క్లుప్తంగా

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



మాట్లాడుతున్న సారయ్య

నంగునూరు(సిద్దిపేట): రైతులకు ధాన్యం అమ్మడంలో ఇబ్బందులు కలగకుండా చూడడంతో పాటు ప్రభుత్వ పథకాలను వివరించి సబ్సిడీలు పొందేలా చూడాలని ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య డైరెక్టర్లకు సూచించారు. సిద్దన్నపేట మార్కెట్ యార్డు పాలకవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు అభివృద్ధి పనుల కోసం రూ.67 లక్షలు మంజూరు చేయించారన్నారు. ఈ నిధులతో రైతులకు వసతులు కల్పించడంతో పాటు అవసరం మేరకు పనులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నాగేంద్రం, పీఏసీఎస్ చైర్మన్ రమేశ్‌గౌడ్, సర్పంచ్ కనకవ్వ, కార్యదర్శి వెంకటయ్య, డైరెక్టర్లు నరోత్తంరెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లేశం, లక్ష్మారెడ్డి, రవి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల కోసమే కంటి వెలుగు

దుబ్బాకరూరల్: అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కుమార్‌తో కలిసి ఎంపీడీఓ భాస్కరశర్మ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరుణ ఇస్తారి, రాజు, పర్సయ్య, హైమావతి, అంగన్‌వాడి సిబ్బంది స్వరూప పాల్గొన్నారు.

వైభవంగా విమాన రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

మర్కూక్(గజ్వేల్): మండలంలోని పాములపర్తి గ్రామంలో సీతాసమేత శ్రీరామచంద్రమూర్తి విమాన రథోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 5గంటలకు ఆలయ వ్యవస్థాపకుడు హనుమంతరావు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, మహా పట్టాభిషేకం, మహా మంగళహారతీ, అనంతరం మహా రథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. రథోత్సవంలో ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, శ్యాంసుందర్, మధు, నరేందర్‌రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

ఎర్రోల్లను కలిసిన బీఆర్‌ఎస్ నేతలు



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

మర్కూక్(గజ్వేల్): రాష్ట్ర ఆరోగ్యశాఖ మౌలిక సదుపాయాల చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్‌ను శుక్రవారం మండల బీఆర్‌ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కరుణకర్‌రెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు కనకయ్య, గజ్వేల్ అధ్యక్షుడు మధు, సర్పంచ్ భాస్కర్, నాయకులు కరుణకర్, సంతోష్‌రెడ్డి, ఆజయ్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం



కరపత్రాలు పంచుతున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): ఇంటి పన్నులు తగ్గించాలంటూ ఈ నెల 6న మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాకు ప్రజలు హాజరై విజయంతం చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. శుక్రవారం పట్టణ పరిధిలోని యాదవనగర్, ఉట్లపల్లి, కర్షకనగర్, శ్రీరాంనగర్, పడమర గుంటూరు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మల్లారెడ్డి, నర్సింగరావు, ఆగంరెడ్డి, సుదర్శన్, బీరయ్య, అరుణ్, చెన్నయ్య, సన్నీ, శ్రీనివాస్, కిష్టయ్య, నగేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వర్గల్ మండల సమావేశం

వర్గల్(గజ్వేల్): మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ జాలిగామ లత అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ మేరీ స్వర్ణకుమారి తెలిపారు. సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆమె కోరారు.

ఇక నుంచి మీరే హక్కుదారులు

- ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- 119 మందికి పట్టాల పంపిణీ



విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న మంత్రి హరీశ్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేటజోన్: అసైన్డ్ భూములకు ఇక నుంచి మీరే హక్కుదారులు అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని చిన్నకోడూర్ మండలం విఠలాపూర్, గంగాపూర్, మాచపూర్ గ్రామాలకు చెందిన 119మంది రైతులకు పట్టా ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. వారం పది రోజుల్లో దాచారం భూ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. సద్ది తిన్న రేవును తలవాలని, పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. బీజేఆర్ భవన్‌లో పోలీస్ నియామకాల పరీక్షలకు సిద్ధం అవుతున్న యువతకు సీపీ శ్వేతతో కలిసి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కష్టపడి చదివి సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఆర్డీఓ అనంత రెడ్డి, నాయకులు శర్మ, సాయిరాం, మాణిక్యారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జగదేవ్‌పూర్‌లో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నరేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గ్రేస్ బాల్ క్రికెట్ టోర్నీ విజేతలకు శుక్రవారం మంత్రి హరీశ్‌రావు బహుమతులను పంపిణీ చేశారు. క్రీడా పోటీలు నిర్వహించిన సర్పంచ్ నరేశ్‌ను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక సంస్థ చైర్మన్ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీ, ఎంపీటీసీ కవిత, కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణరెడ్డి పాల్గొన్నారు.

శ్రీ రాముని ఆలయంలో

దుబ్బాక: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. శుక్రవారం ఇందుప్రియల్ గ్రామంలో శ్రీ రాముని ఆలయంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించి, ఎస్సీ కాలనీలో కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

మహిళా రైతులతో మాటామంతి

ఏమమ్మా బాగున్నారా.. అంత బీర్నిస్ వంటనే పెట్టినవ్ ఎందుకు.. అంటూ దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ రైతులను మంత్రి హరీశ్ రావు ఆప్యాయంగా పలకరించారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఇందుప్రియల్ శివారులో పొలం బాట పట్టి రైతులతో మాట్లాడారు. ఇంతకు ముందు మాకు నీళ్ల బాధ ఉండేదని కానీ పక్కనే కాల్వలకు నీళ్లు విడుదల చేయడంతో నీళ్ల బాద తప్పిందని రైతులు బదులిచ్చారు.



రైతులతో ముచ్చటిస్తున్న మంత్రి హరీశ్‌రావు

విద్యార్థులు కష్టపడి చదవాలి

ములుగు(గజ్వేల్): విద్యార్థుల భవితకు పదో తరగతి పునాది అని, కష్టపడి చదివితే జీవతంలో ఉన్నత స్థాయికి ఎదగొచ్చని ములుగు జెడ్పీటీసీ జయమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని బండతిమ్మాపూర్ జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలకు పూర్తిస్థాయిలో విద్యార్థులను సిద్ధం చేయాలని, వెనుకబడిన వారినపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పది జీపీఏ సాధించిన వారికి మంత్రి హరీశ్‌రావు తగిన ప్రోత్సాహకం అందజేస్తారని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆమెతో బండతిమ్మాపూర్, బస్వాపూర్ సర్పంచ్‌లు యాదమ్మ, ఎల్లమ్మ, హెచ్‌ఎం మల్లేషం తదితరులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ జయమ్మ

జనాబాయికి మంత్రి నివాళి



నివాళి అర్పిస్తున్న మంత్రి హరీశ్‌రావు

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి వెంకటనరసింహరెడ్డి తల్లి జనాబాయి దశదిన కర్మకు శుక్రవారం ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్‌రావు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయనతో పాటు రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్, రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్‌లతో పాటు మండల ప్రజా ప్రతినిధులు నివాళ్లు అర్పించారు.

ఉపాధిహామీ అవకతవకలపై ప్రజావేదిక



ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

చిన్నకోడూరు(సిద్దిపేట): గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీలో పనుల్లో జరిగిన అవకతవకలు బహిర్గతమయ్యాయి. చిన్నకోడూరులో గురువారం నిర్వహించిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలో పలువురి అక్రమాలు బహిర్గతమయ్యాయి. డీఆర్‌డీఓ పీడీ గోపాల్‌రావు, అడిషనల్ డీఆర్‌డీఓ కౌసల్యాదేవి, సామాజిక తనిఖీ బృందం అధికారులు చెన్నకేశవులు, యాదగిరి ఆధ్వర్యంలో 2019, నవంబర్ 1 నుంచి మార్చి 31, 2022 వరకు చేపట్టిన రూ.21 కోట్ల పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. అక్రమాలకు పాల్పడిన వారి నుంచి రూ.4.32 లక్షలను రికవరీకి ఆదేశించి, కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి రూ.52వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. బాగా పని చేసిన సికింద్లాపూర్, చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామాల కార్యదర్శులను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, విజిలెన్స్ అధికారి ప్రభాకర్, ఈజీఎస్ అంబుడ్స్‌మెన్ ఖాజా, ఏపీడీ సతీష్‌కుమార్, ఎంపీపీ మాణిక్యరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఓ సోమిరెడ్డి, ఏపీఓ శివకుమార్ పాల్గొన్నారు.

అన్ని వసతులతో పాఠశాల భవనం

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీలోని దుంపలపల్లిలో రూ.52.62 కోట్లతో అన్ని వసతులతో పాఠశాల భవనం నిర్మిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత అన్నారు. శుక్రవారం కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్‌తో కలిసి పాఠశాల భవనం నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాసు, ఎస్ఎంసీ చైర్మన్ మద్ది సంతోష్, హెచ్‌ఎం నాగేశ్వర్‌రావు, నాయకులు అధికం బాలకిషన్‌గౌడ్ ఉన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

సిద్దిపేటజోన్: మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో సమీక్షలో మాట్లాడారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, స్వచ్ఛ సిద్దిపేట పేరును నిలబెట్టేలా సిబ్బంది పని చేయాలన్నారు. వందశాతం పన్ను వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం స్వచ్ఛ బడి, మందపల్లి డంప్ యార్డ్‌లను పరిశీలించారు. ఆయనతో మున్సిపల్ అధికారులు మహేష్, ఐల్లయ్య, సతీష్ ఉన్నారు.

'రేవంత్ రెడ్డిది టూరిస్ట్ యాత్ర'

హుస్నాబాద్: హాథ్ సే హాథ్ జోడో యాత్రతో టూరిస్ట్‌లా వచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈ ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో చెప్పకుండా వెళ్లాడని రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి విమర్శించాడు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. సంజయ్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి నుంచి సిద్దిపేటకు జాతీయ రహదారి కోసం రూ.578 కోట్లు, కరీంనగర్ – జగిత్యాల రోడ్డుకు రూ.1,900 కోట్లు, కరీంనగర్ -వరంగల్ రోడ్డుకు రూ.2,146.86 కోట్ల నిధులు మంజూరయ్యాయని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని అన్నారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, కో కన్వీనర్ వేణుగోపాల్‌రావు, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత, దొడ్డి శ్రీనివాస్, నాయకులు అరుణ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాంప్రసాద్ ఉన్నారు.



మాట్లాడుతున్న బొమ్మ శ్రీరాంచక్రవర్తి

సంక్షిప్త వార్తలు

◆ **కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**

ములుగు(గజ్వేల్): మండలంలోని మామిడ్యాల ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, జెడ్పీటీసీ జయమ్మ, ఎంపీపీ లావణ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు.

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లిలో పరిధిలో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం ఎంపీపీ ర్యాగల్ల సుగుణ పంపిణీ చేశారు. ఆమెతో ఎంపీపీ ఉపాధ్యక్షుడు దేవి రవీందర్, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, సర్పంచ్‌లు పుల్లోజు కిరణ్‌కుమారాచారి, బచ్చలి మహిపాల్, కోల శ్రీనివాస్, ఎంపీటీసీ భూములుగౌడ్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య ఉన్నారు.

◆ **భూమిపూజ**

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండల కేంద్రం జగదేవ్‌పూర్‌లో శుక్రవారం భగత్ యూత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఎస్ఐ కృష్ణమూర్తి, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి హాజరై నేతాజీ విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలను సన్మానించారు.

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

గజ్వేల్‌రూరల్: మండలంలోని కొల్గూరులో పలువురికి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను కొల్గూరు ఎంపీటీసీ గొడుగు జ్యోతి శుక్రవారం పంపిణీ చేశారు. దావత్ నాగరాజుకు రూ.65వేలు, కొలిచెల్మి కిషన్‌గౌడ్‌కు రూ.19వేలు, అల్వాల రాజుకు రూ.9,500ల చెక్కులు అందించారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణంలోని 3వ వార్డు బురాన్ మియా తోటకు చెందిన తుమ్మ ఎల్లవ్వకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.36వేల చెక్కును శుక్రవారం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొమ్ము నర్సింగరావు అందించారు.

◆ **ఆర్థిక సాయం**

చేర్యాల(సిద్దిపేట): పట్టణానికి చెందిన గందల విశ్వనాథం కుమార్తె నాగలక్ష్మి వివాహానికి ప్రొఫెసర్ జయశంకర్ సేవా సమితి చైర్మన్ కొత్తపల్లి సతీశ్ కుమార్ రూ.20వేలు ఆర్థిక సాయం అందించాడు. శుక్రవారం వధువు కుటుంబానికి అందించాడు. ఆయనతో యువకులు తాహెర్, శ్రావణ్, అజయ్, రజనీకాంత్, భరత్, అఖిల్ పాల్గొన్నారు.

◆ **ఆలయాల అభివృద్ధికి కృషి**

మద్దూరు(హుస్నాబాద్): ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి అన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అందించిన రూ.10లక్ష నిధులతో మండలంలోని రేబర్తి గ్రామంలోని బీరప్ప ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులను బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వంగ భాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

◆ **పరామర్శ**

తొగుట(దుబ్బాక): అనారోగ్యంతో బాధపడుతున్న జప్తిలింగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చిలువేరి రాంరెడ్డిని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు.

◆ **సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి**

సిద్దిపేటజోన్: శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వివేకానంద చౌరస్తాలో శ్రీ చైతన్య కళాశాల దిష్టిబొమ్మను దహనం చేశారు. చరణ్, గుణ, అభినవ్, శివ, జయరాం ఉన్నారు.

◆ **నేడు అవగాహన సదస్సు**

కొమురవెల్లి(సిద్దిపేట): మహిళా దినోత్సవం సందర్భంగా కొమురవెల్లి మండలంలోని టి.టి.డి కల్యాణ మండపంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ యాదవ్ తెలిపారు. శనివారం ఉదయం 11.30గంటలకు జరిగే కార్యక్రమంలో జిల్లా లీగల్ అథారిటీ చైర్మన్ హాజరై మాట్లాడతారని తెలిపారు.

◆ **10 జీపీఏ సాధించాలి**

హుస్నాబాద్‌రూరల్: విద్యార్థులు అందరూ 10 జీపీఏ సాధించాలని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. శుక్రవారం మీర్జాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డాక్టర్ లావుడ్య ధర్మా తదితరులు పాల్గొన్నారు.

◆ **చలివేంద్రం ప్రారంభం**

దుబ్బాక: దుబ్బాక బస్టాండ్‌లో డాక్టర్ కందుల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం డిపో ఇన్‌చార్జ్ మల్లయ్య గౌడ్‌తో కలిసి ప్రారంభించారు.

రసాభాసగా గజ్వేల్ మండల సమావేశం

అధికారులపై సభ్యుల మండిపాటు



మాట్లాడుతున్న ఎంపీపీ అమరావతి, సభ్యులు

గజ్వేల్‌రూరల్: గ్రామాల్లో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం సరికాదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్ ఐవోసీ సమావేశం హాల్‌లో ఎంపీపీ దాసరి అమరావతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పలు సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. తహసీల్దార్ బాల్‌రాజు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ధ్రువపత్రాల కోసం ప్రజలు రోజుల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని అన్నారు. ఐసీడీఎస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టుషాపులు కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ అమరావతి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులకు సహకరించి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పీటీసీ మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణాగౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



లచ్చపేటప్రాథమిక పాఠశాలలో..



మిరుదొడ్డి(దుబ్బాక): జంగపల్లిలో..

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధి లచ్చపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు టీచర్లుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని జంగపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం స్వపరి పాలన దినోత్సవం జరుపుకున్నారు. డీఈఓగా సాహితి, ఎంఈఓగా గణేష్, హెచ్‌ఎంగా చరణ్, ఉపాధ్యాయులుగా మానస, రవి, అనిల్, సాయికిరణ్, సబార్డినేటర్లుగా అజయ్, స్వామి విధులు నిర్వర్తించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వైదుగుల భాస్కర్, టీచర్లు నాగిరెడ్డి, వెంకటేష్, రవి, సౌజన్య, శ్రీకాంత్‌రెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలం మంగోల్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దోనోత్సవం నిర్వహించారు. డీఈఓగా బార్గవీ, ఎంఈఓగా అభిలాష్, హెచ్‌ఎంగా మహేష్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం రాంచంద్రం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వలస కార్మికులకు వసతులు కల్పించాలి



డీపీఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హుస్నాబాద్: ఇటుక బట్టీల్లో పని చేస్తున్న వలస కార్మికులకు మౌళిక వసతులు కల్పించాలని మానవ హక్కుల వేదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ భిక్షపతికి వినతిపత్రం ఇచ్చారు. హుస్నాబాద్ పరిసర ప్రాంతాల్లో ఇటుక బట్టీల్లో ఒడిశా నుంచి వచ్చిన కార్మికులు జీవనం సాగిస్తున్నారని, వారికి ఎలాంటి సౌకర్యాలు లేక దుర్భర జీవితం అనుభవిస్తున్నారని అన్నారు. వారి పిల్లల విద్యాభివృద్ధికి వర్క్‌సైట్ పాఠశాలలను పునరుద్ధరించాలన్నారు. శ్రామిక చట్టం ప్రకారం తగిన వేతనం, మెరుగైన వైద్యం, రేషన్ సౌకర్యం, బీమా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా కమిటీ సభ్యుడు కొయ్యడ కొమురయ్య, ముక్కెర సంపత్, రుద్రవరం శరత్, న్యాయవాది బండ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసనలు



చేర్యాల(సిద్దిపేట): కట్టెల పొయ్యితో నిరసన



కొమురవెల్లి(సిద్దిపేట): సిలిండర్లతో నిరసన

కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్‌ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ, బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆయా మండల కేంద్రాల్లో రోడ్లపై నిరసన తెలిపారు.

చేర్యాల(సిద్దిపేట): గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ ఆధ్వర్యంలో అంగడి బజార్ వద్ద కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ వంటి నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజల నడ్డివిరిచిందని ఆయన మండిపడ్డారు. పట్టణ కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, మల్లేశం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, నాయకులు బాల్‌నర్సయ్య, ఏకానందం, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నవీన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోహెడ(హుస్నాబాద్): కోహెడలో బీఆర్‌ఎస్ నాయకులు కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన తెలిపారు.

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత, మద్దూరు, దూల్మిట్ట మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని దిష్టిబొమ్మ దహనం

కోహెడ(హుస్నాబాద్): వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల కార్యదర్శి ముంజ గోపి, వెంకటయ్య, ఎల్లయ్య, అనిల్, నర్సయ్య, కనకయ్య పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలిపారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గీస భిక్షపతి, జెడ్పీటీసీ సిద్దప్ప, ఎంపీపీ తలారి కీర్తన, మర్రిముచ్చాల సర్పంచ్ బోడుగం పద్మ, ఆలయ ధర్మకర్త సౌజన్య, సంపూర్ణ, లచ్చవ్వ, నాయకులు సార్ల కిష్టయ్య, తలారి కిషన్, మహేష్ పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బెజ్జంకిలో శుక్రవారం నిరసన తెలిపారు. ఆయనతో ఆ పార్టీ కార్యదర్శి దర్మారెడ్డి, శ్రావణ్, మహేష్, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పోటీలు



హుస్నాబాద్‌లో పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఏసీపీ సతీశ్

హుస్నాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కేజేఆర్ గార్డెన్‌లో వ్యాస రచన, ఉపన్యాస, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. పోటీలను ఏసీపీ సతీష్, ఎస్ఐ మహేష్ పర్యవేక్షించారు. 18 ఏళ్లలోపు బాల బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నామని, ప్రతిభ చూపినవారికి సీపీ చేతుల మీదుగా నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. పోటీల్లో 374 మంది విద్యార్థులు హాజరయ్యారు.

దుబ్బాక: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పోటీలను సీఐ మున్నూరు కృష్ణ, ఎస్ఐ బత్తుల మహేందర్ పరిశీలించారు. పోటీలో 154మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.

సిద్దిపేటరూరల్: తోర్నాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పోటీల్లో రాఘవాపూర్ పాఠశాల విద్యార్థులు పి.శివాని, కె.అజయ్, పి.కార్తిక్ ప్రతిభ కనబరిచినట్లు ఉపాధ్యాయులు పూర్ణచందర్, దీవెనమ్మ తెలిపారు.

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలోని రైతు వేదికలో నిర్వహించిన పోటీల్లో మోడల్ స్కూల్, కస్తూర్బా బాలికల విద్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. పోటీలను ఎస్ఐలు శ్రీధర్‌గౌడ్, గంగరాజులు పర్యవేక్షించారు.

సిద్దిపేటరూరల్: నారాయణరావుపేట, సిద్దిపేట రూరల్ మండలాల పరిధిలో నిర్వహించిన పోటీలను ఏసీపీ దేవారెడ్డి, సీఐ జానకిరాంరెడ్డి, ఎస్ఐ కిరణ్ కుమార్ పర్యవేక్షించారు.

ములుగు(గజ్వేల్): వంటిమామిడి వీపీజె ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పోటీలను సిద్దిపేట సీసీఆర్బీ ఏసీపీ చంద్రశేఖర్, ఎస్ఐ రంగ కృష్ణ పరిశీలించారు. పోటీల్లో 184 మంది పాల్గొన్నట్లు తెలిపారు.

తొగుట(దుబ్బాక): తొగుట మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన పోటీలను సీఐ కమలాకర్ పర్యవేక్షించారు. ఆయనతో ఎస్ఐ కర్ణాకర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రతిభా పోటీలను అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్ఐ చంద్రమోహన్ యాదవ్ తదితరులు పరిశీలించారు.